



పురుగు మందుల అమ్మకాలు నిలిపివేత

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు ముత్యాల శేషగిరిరావు కందుకూరు నియోజకవర్గంలో శుక్రవారం ఎరువులు,పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుడ్లూరు మండలంలో రూ. 50,000విలువ గల పురుగుమందులు అమ్మకాలు నిలుపుదల చేశారు. అదేవిధంగా కందుకూరు మండలంలోని మన గ్రోమోర్ సెంటర్లో ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లు సరిగ్గా లేనందున రూ. 3,70,000,ఉలవపాడు మన గ్రోమోర్ నందు రూ 8,20,000విలువ గల వివిధ రకాల పురుగుమందుల అమ్మకాలు నిలిపి వేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారులు కందుకూరు, ఉలవపాడు,గుడ్లూరు షేక్ అబ్దుల్ రహీం, డి. విజయ్ కుమార్ , బి. రవికుమార్ పాల్గొన్నారు.


షాపు యజమానితో మాట్లాడుతున్న దృశ్యం

మూడు పోర్టులు వస్తున్నాయ్..!

- నందగోకులం స్కూల్ ఆదర్శం
- పెద్ద ఎత్తున పరిశ్రమలొస్తాయ్
- ఈదగాలి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


నందగోకులం స్కూల్ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు పోర్టులు వస్తున్నాయని, ఇక్కడ పెద్ద ఎత్తున పరిశ్రమలొస్తాయని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం, మండలం ఈదగాలి గ్రామంలోని చింత శశిధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్, సేవ్ దబల్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. విజయవాడ నుంచి హెలికాప్టర్లో వచ్చిన ఆయనకు సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లాతోపాటు ఎంపి, ఎంఎల్ఎలు స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి చెందిందని, రామాయపట్నం పోర్టు సిద్ధమవుతోందని, దుగరాజపట్నం పోర్టు వస్తున్నాయన్నారు. ఇది జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తాయని,ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందన్నారు. దగదర్తి వద్ద విమానాశ్రయం వస్తుందని, జాతీయ రహదారి, రైలు మార్గం, నౌకాశ్రయం వల్ల రూపురేఖలు మారుతాయన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరడంతోపాటు, బయో ఎనర్జీకి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. . అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని, అదే స్ఫూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ను అగ్రగామిగా నిలుపుతామన్నారు. ఈదగాలి గ్రామంలో 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలో లీటర్ల ఇథనాల్ ను ఉత్పత్తి చేస్తోందన్నారు. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరుగుతోందన్నారు. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ దేశ ప్రగతికి తోడ్పడుతున్నారన్నారు. రైతులు ధాన్యం పంట విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బియ్యం నూకలైనా ఈ సంస్థ కొనుగోలు చేసి బయో ఇంధనం తయారు చేస్తుందన్నారు. పశు సంపదను, మన వారసత్వాన్ని కాపాడేందుకు గ్రీడ్మిల్ మిషన్పై ఎద్దులతో వ్యాయామం చేయిస్తూ విద్యుత్ను ఉత్పత్తి చేసేలా నూతన ప్రయోగం చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడి గోశాలలో సుమారు 400 పైగా పశు జాతులను సంరక్షిస్తూ మన వారసత్వ సంపదను ముందుకు తీసుకెళ్లడం గొప్ప విషయంగా సిఎం చెప్పారు. నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్న చింతాశశిధర్ ఫౌండేషన్ను సిఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వడం అనే కాన్సెప్ట్లో భాగమే పి4, డబ్బులు ఇవ్వడం ఒక్కటే కాదని, చేయూత ఇవ్వడమూ ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పి4 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అందరికీ ఆదర్శనీయమన్నారు. విశాఖపట్నం కేంద్రంగా రూ.88 వేల కోట్లతో గుగూల్ డేటా సెంటర్ ప్రారంభమవుతోందని, రాష్ట్ర భవిష్యత్తు మార్పునకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. చెన్నయ్- అమరావతి, చెన్నయ్ - హైదరాబాద్ మధ్య బులెట్ రైలు ప్రతిపాదనలున్నాయని తెలిపారు. త్వరలో కార్యరూపం దాల్చుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిలు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, బీద మస్తాన్రావు, ఎంఎల్ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, కురుగుండ్ల రామకృష్ణ, నెలవల విజయ శ్రీ, కలెక్టర్ విమాన్షు శుక్లా , విశ్వసముద్ర ఛైర్మన్ చింతా శశిధర్, ఎండి అనిల్కుమార్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర స్థాయి ఛైర్మన్లు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్, పోలంరెడ్డి దినేష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్: ఇటీవల నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ సముదాయంలో అగ్ని ప్రమాదం సంభవించి వ్యాపారస్తులకు నష్టం వాటిల్లిందని మంత్రి నారాయణ దష్టికి టిడిపి శ్రేణులు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న మంత్రి నారాయణ వెంటనే అధికారులను, టిడిపి శ్రేణులను పంపి పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కపిర శ్రీనివాసులు, విజేత రెడ్డి, కప్పిర రేవతి, మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగం భవిష్యత్తుకు ముప్పు

ప్రజాశక్తి-నెల్లూరు: మాదక ద్రవాల వినియోగం వల్ల యువత తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, వ్యక్తిగత జీవితంపై వాటి ప్రభావం పడుతుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.రవేష్బాబు,ఎస్ఐ ఎస్.ప్రభాకర్రావులు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం.. కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.రమేష్బాబు, ఎస్ఐ ఎస్.ప్రభాకర్రావులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మాదక ద్రవ్యాల ముప్పు, చట్టపరమైన చర్యలు వ్యక్తిగత జీవితంపై వాటి ప్రభావం గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థుల అవగాహన కోసం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను వివరిస్తూ రూపొందించిన ఫవర్ పాయింట్ ప్రజెంటేషన్ విధానంలో చిన్న వీడియో ప్రదర్శించారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్ఐ

కొనసాగుతున్న ప్రచార జాతా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని నరుకూరు వాణి (శుభం ఫంక్షన్ హాల్) లో ఈ నెల 11, 12 తేదీలలో సిఐటియు నెల్లూరు జిల్లా 12వ మహాసభలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మండలంలో ప్రజా నాట్య ఎసమండలి కళాకారులు రెండవ రోజు (శుక్రవారం) నర కూరు నుండి పేడూరు, కృష్ణారెడ్డి పాలెం గ్రామాల మీదుగా తోటపల్లిగూడూరు ఈదూరు వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచార జాత నిర్వహించారు.



బాలికలపై వివక్షత చూపొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు :సమాజంలో బాల బాలికలు ఇద్దరినీ సమానంగా చూడాలని , బాలికల పట్ల వివక్షత చూపకూడదని , నేడు అన్ని రంగాల్లో పురుషుల కంటే స్త్రీలే ముందు వరుసలో ఉంటున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని దర్గామిట్ట ప్రాంతంలో జడ్పి బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ ముఖ్యఅతిధిగా హాజరు కాగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత మాట్లాడుతూ ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని, విద్యార్థునులకు సూచించారు . జిల్లాలో భ్రూణ హత్యలు నివారించడానికి , లింగ నిష్పత్తి సమతుల్యానికి , గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం పటిష్టంగా అమలు చేస్తున్నామని, తత్ఫలితంగా రాష్ట్రంలోనే జిల్లా, లింగ నిష్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. ప్రతి 1000 మంది బాలురకు 1011 మంది బాలికలు ఉన్నారని తెలియజేశారు. అనంతరం జడ్పి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆడపిల్లలకు విద్యా , ఆరోగ్యం రెండు కళ్ళలాంటివని , ఈ రెండు రంగాల్లో ప్రతి విద్యార్థిని ఉన్నతంగా ఉండాలని ఉద్బోధించారు. అనంతరం డిఐఒ డాక్టరు ఉమామహేశ్వరి, డిప్యూటీ డిఈఒ వెంకటేశ్వరనాయక్, పిసి, పిఎన్డిటి జిల్లా కమిటీ సభ్యులు కుసుమకుమారి, శ్రీనివాసరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా బాలికా సమానత్వంపై ప్రతి ఒక్కరం కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని సేవ్ ది గర్ల్ చైల్డ్ పిసి , పిఎన్డిటి అంశములపై జిల్లాస్థాయిలో వ్యాసరచన, వకత్వము, చిత్రలేఖనము పై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభను కనపరిచిన వారికి ప్రశంసా పత్రం తోపాటు మొదటి బహుమతిగా 5000 , రెండవ బహుమతిగా 3000 , మూడో బహుమతిగా 2000 అందజేశారు .కార్యక్రమంలో డిపిఎంఒ డాక్టర్ ఎం. రమేష్ , డిఎంఒ ఈ. హుస్సేనమ్మ , డెమో కె. కనక రత్నం , యూపీఎస్సీ జె.వి.ఆర్ కాలనీ సిఒ వెంకటేశ్వర్లు , జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు , విద్యార్థినులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



28న నియోజకవర్గంలో నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కోటి సంతకాలను సేకరించాలని ఈరోజు నుండి రచ్చబండ కార్యక్రమాలను నిర్వహిస్తూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చిన కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కందుకూరు పామూరు రోడ్ లోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి గణేశం గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్.రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: స్థానిక గిరిజన కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలోని నిరక్షరాశులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, కనీసం సంతకం చేయడం నేర్చుకోవాలని కోరారు. మండలంలో సుమారు నాలుగువేల మందికిపైగా నిరక్షరాశులు ఉన్నట్లు తెలిపారు. నిరీక్షణ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎంఇఒ గోవర్ధన్, గ్రామ సర్పంచి పాలకుర్తి శంకర్, సచివాలయం కార్యదర్శి నవీన్, డిప్యూటీ ఎంపీడీఓ లక్ష్మీ లత, గ్రామ పెద్దలు, మేకపోతుల రాఘవయ్య పాల్గొన్నారు.

ఎన్టిఆర్ వైద్య సేవల బకాయిలు వెంటనే చెల్లించాలి

- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు: కూటమి ప్రభుత్వం తక్షణమే ఎన్టిఆర్ వైద్య సేవలకు సంబంధించిన బకాయిలను చెల్లించి ఆరోగ్యసేవలు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విడుదల చేశారు. రాష్ట్రం వ్యాప్తంగా ఎన్టిఆర్ వైద్యసేవలను నిలిపివేస్తున్నామని ఏపి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలల అసోసియేషన్ (ఆషా) ప్రకటించడం ఎంతో బాధాకరన్నారు. పేదల సంజీవని అయిన ఎన్టిఆర్ వైద్య సేవ పథకం ఆగితే పేదలకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు గాల్లో కలిసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఈ నేపథ్యంలో అత్యవసర విభాగమైన ఆరోగ్య సేవలు ఆగిపోకుండా చూసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, తక్షణమే నిధులు విడుదల చేసి ఎన్టిఆర్ వైద్య సేవా పథకం సేవలు నిలిచిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు ప్రయివేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎన్.టి.ఆర్ వైద్య సేవలు యథాతథంగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి చేస్తుందన్నారు.

హెలిప్యాడ్ పర్యవేక్షణ

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్: సిఎం చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లా పర్యటన పురస్కరించుకొని వెంకటాచలం మండలం నందన విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్లాంట్ లిమిటెడ్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నిర్వహణ విధులను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నిర్వహించారు. వివిఐపీలకు హెలిపాడ్ వద్ద పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ప్రోటోకాల్ నిర్వహణలో సిఎం ఓ కార్యాలయం నిర్దేశించిన వ్యక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించారు.




మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

సంస్థాగత నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు

:రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ,అభివృద్ధి రాజ్యం 2029లో రావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతమైన నిర్మాణం కలిగి ఉండాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం కందుకూరు నాయకులతో కాకాణి భేటీఅయి మాట్లాడారు. గ్రామస్థాయి నుండి ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ,యువత, మహిళ వివిధ విభాగాలతో పాటు గ్రామ పార్టీ నిర్మాణం పటిష్ట పరచాలని అందుకు కమిటీల నిర్మాణం త్వరితగతిన జరిగేందుకు ఎస్సీ కమిటీ నిర్మాణ పరిశీలకులుగా నియోజకవర్గానికి నియమిస్తున్నామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిల పర్యవేక్షణలో పార్టీ నిర్మాణం లో భాగంగా ఎస్సీ కమిటీలను ప్రతి గ్రామంలో, పట్టణ వార్డుల్లో పార్టీ కోసం,జగన్ కోసం పనిచేసే కార్యకర్తలను గుర్తించి నిర్మాణ కమిటీలలో వేయాలని సూచించారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, న్యాయవాది బద్దిపూడి. రవీంద్ర, జిల్లా అధికార ప్రతినిధి కూనిపోగు ఇర్మియా, యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరి. నాగార్జున, సీనియర్ నాయకులు మందాడి జగన్ లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


పోస్టర్ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాయకులు,కార్యకర్తల కోసమే డిజిటల్ బుక్

ప్రజాశక్తి-లింగసముద్రం: వైసిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అందుకే మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ప్రారంభించారని మండల వైసిపి అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని వైసీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ను ఆవిష్కరించారు.కూటమి ప్రభుత్వం లో మన కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా,అభయం అని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ు డబ్బుగొట్టు మల్లికార్జున, వంటెల శ్రీనివాసులు,ఏందోటి మాల్యాద్రి, చీమల శ్రీనివాసులు, షేక్ షఫీ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సైదాపురం: మండల కేంద్రంలో వైసిపి మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్, మండలంలోని నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రెడ్ బుక్ అరాచకాలను అడ్డుకునేందుకే డిజిటల్ బుక్ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవరైనా సరే టిడిపి కూటమి నాయకులతోనైనా, అధికారులతోనైనా, ఇబ్బందులు పడుతుంటే వెంటనే డిజిటల్ బుక్లో వివరాలు రిజిస్టర్ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో మీకు ఏదైనా అన్యాయం జరిగి ఉంటే మీ డిటైల్స్ డిజిటల్ బుక్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ంవైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో మెడికల్ కళాశాల ప్రైవేటు కరణ వ్యతిరేకిస్తూ శుక్రవారం" వైసిపి కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం" కార్యక్రమం పోస్టరును మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , ఎంఎల్సి పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగా మురళీధర్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

పలు చోట్ల ఐద్వా జెండా ఆవిష్కరణలు

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని 17, 53 డివిజన్ ప్రాంతాలల్లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం 17వ డివిజన్లో ఐద్వా రూరల్ కార్యదర్శి షాహినా బేగం , 53వ డివిజన్ ప్రాంతంలోని విజయ పాల డైయిరీ సమీపంలో ఐద్వా నగర కార్యదర్శి కె.పద్మలు ఐద్వా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా సంఘం మహిళలకు, యువతకు అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై దాడులు, దౌర్జన్యాలు అధికమౌతు న్నాయన్నారు. ఈ దాడులు, దౌర్జన్యాల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మహిళా హక్కులను కాపాడేందుకు మహిళలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అనంతపురంలో మూడు రోజుల పాటు నిర్వహించతలపెట్టి ఐద్వా 16 వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. 17వ డివిజన్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐద్వా రూరల్ అధ్యక్షురాలు ఎస్కె షంషాద్, సాయి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా 53వ డివిజన్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐద్వా నగర కమిటీ సభ్యులు కె. పద్మ,ఎం. మంజులమ్మ ,భార్గవి ,లక్ష్మి ,రాజేశ్వరి ,సుశీలమ్మ ,షబ్బీరా,ఖాదర్ అమ్,విజయ,పాలక .పద్మ తదితరులు పాల్గొన్నారు.


నెల్లూరు నగరంలో


నెల్లూరు రూరల్లో

ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన నాయకుడని, రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతిగా నిలిచారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశల రూపకర్తగా, అభివృద్ధి శిల్పిగా, టెక్నాలజీ ద్వారా రైతు కుటుంబాలలో విద్యార్థులను ఐటీ ఉద్యోగులుగా తయారుచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన నేతగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గర్వకారణమైన రోజు అని అభివద్ధి అనే పదానికి అర్థం చెప్పిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడని సామాన్య స్థాయి నుంచి అసమాన్యమైన నాయకుడిగా ఎదిగి, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేశారన్నారు.రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, యువత భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఎన్నో అవమానాలు, ఒడిదుడుకులు ఎదురైనా వెనుదిరగని ధైర్యం, దూరదష్టి, కష్టపడే స్వభావం చంద్రబాబు నాయుడుని ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టిందనిపేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజానీకం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



హార్డ్వేర్ దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో శుక్రవారం హార్డ్వేర్స్ దుకాణాలపై ఎంపిడిఒ బి. సురేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వం నూతన ప్రవేశించిన జీఎస్టీ ,సూపర్ సేవింగ్ లో భాగంగా క్రయవిక్రయాలు అమలు చేస్తున్నారా లేదా అని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వినియోగదారుకు దుకాణదారులు జిఎస్టి ,సూపర్ సేవింగ్ లో అందరికీ సక్రంగా అమలు చేస్తున్నారా. వినియోగదారులను తప్పుదోవ పట్టించి మోసం చేస్తున్నారా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇఒపిఆర్డి శ్రీనివాసులు, సెక్రటరీ వీరయ్య, వంశీ కృష్ణ ,శివప్రసాద్ తదితరులున్నారు.

సిఎంకు ఘనసత్కారం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ల తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. జిల్లా పర్యటన భాగంగా శుక్రవారం సిఎం చంద్ర బాబు సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయనకు జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ చంద్రబాబుకు కిరీటం తొడిగి కత్తిని బహూకరించారు. కార్యక్రమంలో చిముకుల శరత్, తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి-గుడ్లూర రూరల్: మండలంలోని చిన్న లాటరీపీ గ్రామంలో. అంగన్వాడీ సెంటర్లో ఉలవపాడు ప్రాజెక్ట్, సిడిపిఒ మాధవి లత ఆదేశాల మేరకు సుపోషిత్ భారత్ -సాక్ష్యం భారత్. జనాందోళన్ . పోషకాహార భద్రత ఆరోగ్యకరమైన జీవనశైలి ఆరోగ్యవంతమైన మహిళ. శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది. దీనిలో భాగంగా సూపర్వైజర్ కామేశ్వరి. మాట్లాడారు. చిన్నపిల్లలకు పౌష్టికాహారమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పండ్లు. ఆకుకూరలు అనేక రకాల పౌష్టిక ఆహారాన్ని ఏ విధంగా అందించాలో వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించారు. తల్లిపాలలో శిశువుకు అనేక రకాల పోషకాలను కలిగి ఉంటాయన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎస్. పద్మావతి. యు. ఆదిలక్ష్మి, ధనలక్ష్మి. ఎస్ .సుబ్బమ్మ, ఆయా ప్రియాంక, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు



ప్రజాశక్తి-కందుకూరు: ప్రాజెక్టు అర్బన్ బి సెక్టార్ బలిజ పాలెం అంగన్వాడీ కేంద్రంలో సి డి పిఒ కె.ఉషారాణి ఆదేశాల మేరకు ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా ప్రోగ్రాం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ పోషకాహారం, పురుషుల భాగస్వామ్యంపై, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం,, జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు వై.రాజేశ్వరి, బి.పద్మావతి, ఆయా వై.సత్యవతి, తల్లు లు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలోకందుకూరు ప్రాజెక్టు సెక్టార్ లోని శ్రీనగర్ కాలనీ1 అంగన్వాడీ కేంద్రం లో సిడిపిఒ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్ వైజర్ షేక్ షకీలా బేగం పౌష్టికాహార మాసోత్సవాలు జరిపారు. కార్యక్రమంలో 7నెల నుండి 6సం పిల్లల తండ్రులు ,వరల్డ్ విజన్ స్టాఫ్ పుల్లారావు ,భారతి, అంగన్వాడీ కార్యకర్తలు కోటిరత్నం , కేశవకుమారి, శ్రీదేవి, రమాదేవి ,శ్రీలక్ష్మి ,విజయ కుమారి పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పిల్లలలో సాంఘిక సంబంధాలను మరింతగా పెంపొం దించాలని జిల్లా ఆరోగ్య సర్వలైన్స్ అధికారి డాక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మా నసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఆరోగ్య సర్వలైన్స్ అధికారి డాక్టర్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు సాంఘిక సంబంధాలను మరింతగా పెంపొందించాలని తెలియజే శారు. జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతూ పి ల్లలు ఫోన్లకు దూరంగా ఉండి మానసిక ఆరోగ్యాన్ని పెం పొందించేలా వ్యాయామం లాంటి కార్యక్రమాలు చేప ట్టాలని తెలియజేశారు. ఎంఇఒ సన్నపురెడ్డి వేణుగోపా ల్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఆత్మహత్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, కనుక పాఠశాల స్థాయి లోనే ఆటలు ద్వారా యోగా ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. పాఠశాల ఇన్ఛార్జ్ సుబ్బా రె డ్డి మాట్లాడుతూ పిల్లలు పాఠశాలలో ఇంట్లో తల్లిదండ్రులు పెద్దలతో మంచిగా మెలగాలన్నారు.కార్యక్రమంలో టీచర్ రామచంద్రయ్య, జ్యోతిర్మయి, ఐఈపి లావణ్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పా ల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ భాస్కర్

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల పరిధిలోని రామాయపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పౌష్టికాహారోత్సవాల భాగంగా కిషోర వికాస్ సందర్భంగా కౌమార బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ కే. రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు వయసును బట్టి చక్కెర, ఉప్పు, నూనెలు ఎలాగ వాడాలి పేర్కొన్నారు. కౌమర బాలికలకు సూచనల సలహాలు అందజేశారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మోజ్, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ప్రసన్న లక్ష్మి, మరియమ్మ, వెంకటేశ్వరమ్మ





మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలో బాలికలు మానసికంగా దృఢంగా ఉండి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పలిగిల అశోక్ తెలిపారు. మనుబోలులోని జెడ్పి బాలికల హైస్కూల్లో శుక్రవారం వరల్డ్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు లైఫ్‌స్టైల్, మంచి ఆహారం, నాణ్యమైన నిద్ర ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చని తెలియజేశారు. ఆత్మహత్యలు అనే ఆలోచన నుండి ఎలా విడిపించబడాలో తెలియజేశారు. మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి.. మానసిక ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి.. అనే విషయాలను విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు ఆటలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ద్వారా మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : సంగం మండలం పేరమన గ్రామం వద్ద కారు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు చందుప్రియ, విశ్వంత్ లను కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి పరామర్శించారు. శుక్రవారం టిడిపి నేతలతో కలిసి ఇందుకూరుపేట అరుంధతీయవాడలోని బాధితుల నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని, విద్యను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు విపిఆర్ ట్రస్ట్ ద్వారా రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించామన్నారు. అంతేకాకుండా అన్ని విధాల ఆ కుటుంబానికి తమ అన్నదండలు ఉంటాయని, వారి చదువులతోపాటు ఆరోగ్య స్థితిగతులను తమ నాయకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, ఏకుళ్ళ పవన్‌రెడ్డి, చెంచుకిషోర్ బాబు, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, దాసరి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు క్రీడాపోటీలు



ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ మహిళల గేమ్స్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబుల్స్, కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీలో కావలి జె.బి.కళాశాల పి.డి. ఆధ్వర్యంలో శుక్రవారం మనోహర్ నిర్వహించారు. విఎస్‌యు స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్రాయులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ చిలుమూరు శ్రీనివాస రావు అధ్యక్షతన ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సుమారుగా జిల్లాలో 13 కళాశాలల నుండి ప్రాతినిధ్యం వహించారు. సుమారుగా 200 మంది మహిళా క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు. కబడ్డీ విన్నర్స్‌గా కావలి శ్రీ సాయి డిగ్రీకళాశాల, రన్నర్స్‌గా జవహర్ భారతి (కావలి) నిలిచారు. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్ విన్నర్స్‌గా జెనెక్స్ (నెల్లూరు) రన్నర్స్‌గా జవహర్ భారతి (కావలి) ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ చేపూరు మణికంఠ, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ విజయ కర, వివిధ కళాశాల పిడీలు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం వారు గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్ కుల ప్రజానీక పరిధిలో తిక్కవరపాడు గ్రామ రైతులకు వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ జె.లలితాశివజ్యోతి రైతులకు పలు కీలక సూచనలు చేశారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు ఉచితంగా బి.పి.టి.5204, యం.సి.యు. 103 వరి విత్తనం పంపిణీ చేశారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం ఎలా అనే అంశాలపై మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యాశాఖ అధికారి పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ఉత్తమ మార్కులు సాధించడం ఎలా అనే విషయంపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ మెస్, అప్పులు బిగిస్తున్న సందర్భంగా ఏ విధంగా బిగించాలి ఎలా బిగించాలనే విషయంపై మేస్త్రీలకు అవగాహన కల్పించారు. హెచ్ఎం షేక్ హసీనా, ఫస్ట్ అసిస్టెంట్ డి.రమేష్ పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఆర్ఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో అదనపు గదుల నిర్మాణాలు నిర్దేశిత గడువులో పూర్తిచేసి అందివ్వాలని క్వాలిటీ కంట్రోల్ డిఇఇ ఎండి మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరుగుతున్న అదనపు తరగతి గదులు, ల్యాబ్, నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ డిఇఇ ఎండి మురళీధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, క్యూరింగ్ బాగా చేయాలని, పనులను నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, కాంట్రాక్టర్లు గడ్డం శ్రీనివాసుల నాయుడు, బొజ్జ శ్రీనివాసులు, గూని మేస్త్రి పాల్గొన్నారు.

ఎఫ్ఏ-2 పరీక్షలకు సన్నద్ధం చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : ఎఫ్ఏ-2 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సర్వరాబాద్ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యాశాఖ అధికారి అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే బాగున్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. 13వ తేదీ నుండి ఎఫ్ఏ- 2 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసులు పాల్గొన్నారు.

సురేంద్రబాబుకు డాక్టరేట్

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం నేతాజీనగర్లో ఉన్న వైకెఆర్అండ్ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్ పంచాక్షరి సురేంద్రబాబు శ్రీ వెంకటేశ్వర విద్యాలయం నుంచి డాక్టరేట్ అవార్డు పొందారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో ఆయనకు ప్రిన్సిపాల్ సహచర అధ్యాపకులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఫైనాన్షియల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎన్టీపీసీ లిమిటెడ్ అనే అంశంపై డాక్టర్ పంచాక్షరి సురేంద్రబాబు పరిశోధన చేసినందుకు గాను యూనివర్సిటీ వారు ఈ పిహెచ్ డిగ్రీ అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్న ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ్ ప్రసాద్, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు. అంతకుముందు ఆయనను అభినందనలతో సత్కరించారు.

మానసిక ఆరోగ్యమే ప్రధానం

ప్రజాశక్తి-కోవూరు : విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రధానమని జిల్లా కెరియర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ మధు అన్నారు. కోవూరు మండల పాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ అలీ, చంద్రమోహన్ ఉన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు గ్రామపంచాయతీ చెంచులక్ష్మీ పురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు పేడను పూసినందుకు గ్రామస్తులు చెంచులక్ష్మి అంబేద్కర్ విగ్రహం వద్ద చెంచులక్ష్మీపురం నుండి బోగోలు వైపు చెంచులక్ష్మీ పురం నుండి నాగులవరం వైపు మొత్తం 2 సిసి కెమెరాలను శుక్రవారం గ్రామస్తుల సహకారంతో అమర్చారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూసేందుకు ముందు జాగ్రత్త ఉండాలని ఎస్ఐ ప్రభాకర్ సూచనలతో కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

అక్రమాలు, అవినీతికి ఈ రహదారే సాక్ష్యం..

- రూ.కోటితో నిర్మించిన రోడ్డు వారానికే ధ్వంసం
- హడావిడికి మరమ్మతులు చేపట్టిన కాంట్రాక్టర్



రోడ్డు మార్జిన్ పటేల్‌మని పగులుతున్న వైనం

ప్రజాశక్తి-కందుకూరు

కాంట్రాక్టర్ల అక్రమాలకు అధికారుల అవినీతికి రహదారి సాక్ష్యం.. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయిన వారం రోజులకే నిట్ట నిలువుగా పగులుతోంది కందుకూరు వెంకటాద్రిపాలెం తారు రోడ్డు. కందుకూరు మున్సిపాలిటీలోని వెంకటాద్రిపాలెంకు వెళ్లే ఈ రోడ్డును పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించారు. ఖర్చు అక్షరాల కోట్ల రూపాయలు. నాబార్డు నిధులతో నిర్మించిన ఈ రోడ్డుకు కాంట్రాక్టర్ లింగసముద్రం మండలంలోని చిన్నపవని గ్రామానికి చెందిన ఓ నేత. వెంకటాద్రిపాలెం కు వెళ్లే పాత తారు రోడ్డు దెబ్బతినడంతో కొత్తగా ఈ తారు రోడ్డు వేశారు. అయినా నిర్మాణం పూర్తయి వారం రోజులు గడవక ముందే రోడ్డు అనేక చోట్ల పగుళ్ళు బారింది. ప్రత్యేకించి రోడ్డు అంచులు పేటేల్‌మని పగిలిపోయాయి. ఈ పగుళ్ళ వ్యవహారం గురువారమే ప్రజల దృష్టికి వెళ్లడంతో కాంట్రాక్టర్ హడావిడిగా శుక్రవారం మరమ్మతులకు పూనుకున్నాడు. పగుళ్ళు ఇచ్చిన తారు రోడ్డు పెళ్ళలను మార్జిన్లలోకి నెట్టివేశారు. ఏనాడు కనీవిని ఎరగని రీతిలో సరికొత్త రోడ్డు వారం రోజులకే ధ్వంశం కావడం వెనక నిర్మాణంలో చోటు చేసుకున్న అక్రమాలు ఉన్నాయి. ధ్వంసమైన పాత రోడ్డును పూర్తిస్థాయిలో పగలగొట్టి కొత్త కంకరను కలగలిపి తొలి పొర నిర్మించాలి. ఆ పొరను రోలర్‌తో తొక్కించాలి. కొత్త కంకర నిర్ణీత మొత్తంలో వేయకపోగా నామమాత్రం గానే తొక్కించారని తెలిసింది. వెట్ మిక్సింగ్ పొరల నిర్మాణంలో ఇలాగే అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తారు పొర నిర్మాణంలోనూ అంతే. నిర్దేశిత ఉష్ణోగ్రత వద్ద తారును మరిగించి పొర వేయాలి. తగినంత ఉష్ణోగ్రత లేకుండానే తారుపొర నిర్మించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి తోడు రోడ్డుకి రెండు వైపులా నిర్మించిన మార్జనుల పనులలోను అవతకులు జరిగాయి. మార్జిన్లలను గ్రావెల్ మట్టితో నిర్మించాలి.నిర్దేశిత మందంతో గ్రావెల్ పోసి దానిని రోలర్‌తో తొక్కించాలి. గ్రావెల్‌ను రోలర్‌తో తొక్కించటంలోను అవకతకలు జరిగాయి. తారుపొరకి గ్రావెల్ పొరకు మధ్య కొన్నిచోట్ల చెప్పుకోదగిన వ్యత్యాసం ఉంది. దీంతో తారుపొర చివరన వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఆ పొర విడిపోయి గ్రావిల్ పొరపై పడుతుంది. వారం రోజులకే కొత్త రోడ్డు దెబ్బ తినడంపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమంతరావును ప్రజాశక్తి వివరణ కోరగా కాంట్రాక్టర్ హడావుడిగా పనులు చేయడం వల్ల ఇలా జరిగిందని చెప్పారు. కాంట్రాక్టర్ హడావిడిగా పనులు చేశారు. హడావిడిగా రోడ్డు నిర్మిస్తుంటే అధికారులు ఎందుకు చూస్తూ ఊరుకున్నారు. నిబంధనల ప్రకారం కోటి రూపాయల విలువగల ఈ రోడ్డు నిర్మాణ పనులను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వంటి ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి. ఈ ఉన్నతాధికారులు ఎవరు రోడ్డు నిర్మాణ పనుల వైపు తొంగి కూడా చూడలేదని తెలిసింది. ఇక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంతరావు తానే స్వయంగా దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాస్తవానికి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కూడా అప్పుడప్పుడు తప్ప నిర్మాణ పనుల వైపు వెళ్లనేలేదు.

సూపర్‌సిక్స్ అట్టర్ ఫ్లాప్..

- వైసిపి నేతల ఆత్మీయ సమ్మేళనంలో వైసిపి నేతలు



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-వరికుంటపాడు

కూటమి ప్రభుత్వంలో సూపర్‌సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందని వైసిపి నేతలు పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం మండలం లోని విరువూరులో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో అక్రమ మద్యంతో రూ.వేలకోట్లు దోచుకుంటున్నారని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని నియోజకవర్గంలో యూరియా కొరత రైతులను వెంటాడుతుందని కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు పాలనను విమర్శించారు. అనంతరం రాబోవు రోజులలో గ్రామ కమిటీల ద్వారానే పార్టీ కార్యకలాపాలన్నీ జరగాలని నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు పార్టీ నిర్ణయాలను దిశానిర్దేశం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి ఐదు మెడికల్ కాలేజీలను పూర్తి చేసి అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలోకి తీసుకురావడం ఎంత సమంజసమన్నారు. పేద మధ్యతరగతి పిల్లలు డాక్టర్ విద్య చదవాలి అనేది కలగానే మిగులుతుందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా అక్రమ గ్రావెల్, ఇసుక జామాయిల్, ఎర్రచందనం రవాణా జరుగుతుందని నిరోధించే పరిస్థితిలో అధికార యంత్రాంగం లేదని ఎద్దేవా చేశారు. నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీల ద్వారానే పార్టీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నెల్లూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ జంకే వెంకటరెడ్డి, ఎంఎల్‌సి మేరీగ మురళి, నియోజకవర్గం నాయకులు ధనుంజయరెడ్డి, యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి మాజీ ఎంపిపి చైర్మన్ అలీ, చేజర్ల సుబ్బారెడ్డి, విరువూరు వైసిపి నాయకులు ముదిమాల మురళీ కృష్ణారెడ్డి, గోను శ్రీకాంత్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తిరుపతిరెడ్డి చెంచిరెడ్డి, శివారెడ్డి, మండలాల కన్వీనర్లు జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



విభజనకు వ్యతిరేకంగా చేతులు ఎత్తిన గ్రామస్తులు

పంచాయతీ విభజనకు వ్యతిరేకం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిన్నమాచనూరు గ్రామ పంచాయతీ విభజనపై సర్పంచ్ నరసింహారావు, ఎంపిటిసి గురవమ్మ, కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు, సభ్యులు తమ ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీని మూడు భాగాలుగా విభజించాలని కొందరు పెద్దలు చేసిన ప్రతిపాదనను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. విలీనం ముద్దు.. విడిపోవడం వద్దు.. అంటూ గ్రామస్తులు నినాదాలు చేశారు. పంచాయతీలో 12మంది వార్డు సభ్యులలో 11మంది సభ్యులు పంచాయతీ విభజనను వ్యతిరేకిస్తూ తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు. 4వ వార్డు సభ్యుడు మాత్రమే విడిపోవాలనే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విలీనాన్ని సమర్థిస్తూ, సర్పంచ్ కలకం నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు పావులూరి వెంకట్రామయ్య మాట్లాడుతూ గ్రామంలో శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే పంచాయతీ ఏకత్వమే అవసరమని ప్రజలంతా అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి, సౌకర్యాల విస్తరణ, ప్రజాసేవల సమర్థత కోసం ఒకటిగానే కొనసాగడం మంచిదన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం



ఆధార్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం మహిమలూరు గ్రామ సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఒ పఠాన్ రఫీఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రఫీఖాన్ మాట్లాడుతూ ఆధార్ కేంద్రం ద్వారా మహిమలూరికి చుట్టుపక్కల గల గ్రామ ప్రజలందరికీ, మండలంలోని ఇతర గ్రామస్తులకు కూడా ఆధార్ సేవలు అందించబడునని సదరు సేవలు ఉపయోగించుకోవాల్సిందిగా ఎంపిడిఒ తెలియజేశారు. మహిమలూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఆధార్ కేంద్రం ద్వారా నూతన ఆధార్ కార్డులు పొందడం, ఆధార్ కార్డులోని అప్డేషన్స్ అనగా అడ్రస్ మార్పులు, బయోమెట్రిక్ ఆథెంటికేషన్స్ అప్డేషన్స్, మొబైల్ నెంబరు మార్పులు, ఆధార్‌తో మొబైల్ నెంబరు అనుసంధానం, ఐరిస్ అప్డేషన్స్ లాంటి సేవలు అందించబడునని కావున సదరు సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా ఎంపిడిఒ తెలియజేశారు. కార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి విజయ్, టిడిపి నాయకులు వల్లూరి.వెంకట రమణారెడ్డి, మద్దినేని నారాయణ పాల్గొన్నారు.

సి.జె.ఐ.పై దాడి హేయం



ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై తన కాలి బూటును విసిరి, దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే మతోన్మాద న్యాయవాది దుశ్చర్యలపై దేశ రాష్ట్రపతి స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కావలి రూరల్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్ర వారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో అక్కడి సిబ్బంది సాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ సిజెఐపై జరిగిన దుర్మార్గపు దాడిని ఖండించాలన్నారు. ఈ సంఘటనకు పూర్వం దేశంలో భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదులు దాడులు చేస్తున్నారన్నారు. భిన్న అభిప్రాయాలు, భిన్న సంస్కృతులు ఉన్న ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వంగా ముందుకు సుసంపన్నమైన భారతదేశాన్ని నిర్మించుకుంటున్న క్రమంలో దేశప్రజలు ఐక్యంగా ఖండించి, భారత రాష్ట్రపతి ఈ విషయంలో జోక్యం చేసుకొని, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కావలి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణయ్య, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.జాన్, ఆర్.సీతారాం సింగ్, ఆర్.శ్రీనివాసులు, ఎస్.మధు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు



ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 15సంవత్సరాల పాటు పరిపాలన పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడుకు కావలి ఎంఎల్ఎ దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 1995 సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలిసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు రెండు పర్యాయాలుగా 8యేళ్ల 255 రోజులు సిఎంగా పని చేశారన్నారు. మూడోసారి 2014లో నవ్యాంధ్ర సిఎంగా 1816 రోజులు, తిరిగి ఇప్పుడు నాలుగోసారి ముఖ్యమంత్రి గా గత 485 రోజులుగా పని చేస్తున్నారన్నారు. మొత్తం మీద సిఎంగా నేటితో సరిగ్గా 15యేళ్ళ మైలురాయిని దాటుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఈరోజు ఒక శుభదినమన్నారు. అభివృద్ధి ప్రదాత, ఆంధ్ర రాష్ట్ర విధాత,నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు శుక్రవారంతో పూర్తి చేసుకున్న తరుణంలో, ఒక సామాజిక స్థాయి నుంచి, అసమాత స్థాయికి ఎదిగి రాష్ట్రం కోసం, ఈ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం ఎన్నో అవమానాలు ఎన్నో ఒడిదుడుకులు ఎన్నిటినైనా ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో, అందరికీ జాతి గౌరవాన్ని నలుదిశలా వ్యాప్తింప జేస్తూ, ప్రపంచ నలుమూలల టెక్నాలజీని వ్యవస్థను పెంపొందించడం చేశారన్నారు. దేవుడు వారికి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనసారా కోరుకుంటూ పేద బడుగు బలహీన వర్గానికి ఆశాజ్యోతి, 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో మరో 15యేళ్లు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటూ, వారికి ఇదే కావలి ప్రజానీకం తరపున ధన్యవాదాలు, శుభాభినందనలు, తెలియజేస్తున్నామన్నారు.

వేమిరెడ్డి కోటారెడ్డికి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు : శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా ఇటీవల నియమితులైన వేమిరెడ్డి కోటారెడ్డిని వారి నివాసంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి కోటారెడ్డి పట్ల అభినందనలు వ్యక్తం చేస్తూ, ఆయన నియామకం దేవస్థానం అభివృద్ధికి దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు బాలరవి, జిల్లా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ మాజీ సభ్యులు ముసలి సుధాకర్, కోవూరు నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి నాటకరాణి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కొడవలూరు

నరుకూరులో 11, 12 తేదీలలో జరుగుతున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కొడవలూరు మండలం సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు నున్నం సురేష్ తలారి నరసింహం శుక్రవారం పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికుల అందరూ ఐక్యతతో ఈ జిల్లా మహాసభలకు హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ మేరకు వారు ప్రజలందరికీ కరపత్రాలను పంచారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ



ప్రజాశక్తి-అనంతసాగరం


మండలం లోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలలోని స్టాక్స్, బిల్లుబుక్స్, ఇన్వాయిస్‌లను ఆమె పరిశీలించారు. ఆమెవెంట వ్యవసాయాధికారిణి శైలజా కుమారి, విఎఎ కృష్ణవేణి ఉన్నారు.

పోషణ్ మహా కార్యక్రమం

ప్రజాశక్తి-కలిగిరి

మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు స్వర్ణ కొండయ్య, అంగన్‌వాడీ టీచర్ స్వర్ణ లలితమ్మ, హెల్పర్ స్వర్ణ ప్రభావతి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యత ముర్రిపాల ఆవశ్యకత గర్భిణులకు బాలింతల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ మధుసూదన్ రావు, ఆశా వర్కర్ దువ్వూరి మేరీ, తదితరులున్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం



ప్రజాశక్తి కోవూరు

కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం కోవూరు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, యోగా పోటీలను ఎంఇఒ రహీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఈ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పి సులోచన, స్వాతి, ఉన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి

- ఆనందంలో తొడుగుపల్లి గ్రామస్తులు



హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని కొండాయపాలెం - తొడుగుపల్లి మీదగా పామూరుపల్లి సుమారుగా 5కిలోమీటర్ల మేర ప్రధాన రహదారిని పూర్తి చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆ రోడ్డు మరమ్మతులకు గురై చాలా సంవత్సరాలు గడుస్తున్నా పాలకులు పట్టించుకోలేదన్నారు. ఆ సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామస్తులు సర్పంచ్ తెల్లగొర్ల సుశీల వెంకటయ్య ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు సహకారంతో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లగా ఎంఎల్ఎ తక్షణం స్పందించి రూ.1.80 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశారన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్ టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, గ్రామ సర్పంచ్, తెల్లగొర్ల సుశీల వెంకటయ్యలకు కతజ్ఞతలు తెలుపుతూ గ్రామ నాయకులు దనెంకుల నాగేంద్రబాబు, మాదినేని వెంగళరావు, నక్కల నాగార్జున, నక్కల నాగేశ్వరరావు, స్కూల్ చైర్మన్ నక్కల నాగయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



సంతకాల సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెం నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దీ చోడ్ దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజల మద్దతును కోరుతున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరితోనే అధికారంలోకి రావడం జరిగిందని, బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడుతుననారన్నారు. బిజెపి పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రసూల్, ఎం ఖాజాసుల్తాన్, కె కౌసల్య, వి విజయమ్మ, టి ప్రసాద్ పాల్గొన్నారు.

కోటి సంతకాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసం వద్దగల వైసిపి కార్యాలయంలో "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా" వైసిపి కోటిసంతకాల ప్రజాఉద్యమం పోస్టర్‌ను కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసిపి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ వైసిపి అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, అల్లూరు మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, కావలి రూరల్ మండల అధ్యక్షుడు వాయిల తిరుపతి, కనుమర్లపూడి నారాయణ, చెన్ను ప్రసాద్ రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్న పుల్లయ్య, దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, షాహుల్ హమీద్, కలికి శ్రీనివాసులు రెడ్డి, మండలి కష్ణారావు, కుందుర్తి శ్రీనివాసులు, అబ్దుల్లా, మునీర్, వలి, స్కై ల్యాబ్, అమర శ్రీనివాస్, కమతం వేణు, పద్మనాభ రెడ్డి, గయాజ్, షేక్ పార్థు,షేక్ నాయబ్ రసూల్, ద్రోణాదుల వెంకట్రావు, సురేష్, నాగేశ్వరమ్మ, కళ్యాణి, చౌదరిపాలెం ప్రసన్న, చైతన్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఓఎస్ఆర్‌పై శిక్షణ

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు 14, 15 తేదీలలో ఓఎస్ఆర్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి ప్రకటనలో తెలిపారు. అన్ని పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఉదయం 10 గంటలకు ఎంపిడిఒ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో పాల్గొనాలని తెలిపారు.